ఈలోగా శాంతిభర్త కుమార్ వచ్చాడు.

....పరిస్థితి చూసి శాంతి దగ్గరకు వెళ్ళడానికి జంకుతున్నాడు కుమార్.

నిప్పుకణికల్లాంటి....

ఎర్రని కళ్ళతో....

చేతిలో అగ్గిపెట్టెతో....

కాళికలాగా శాంతి.

"వద్దుశాంతీ" అని ప్రాధేయపడుతున్నట్లుగా తన తల్లిని నిశ్చేష్టుడై చూస్తున్నారు కుమార్.

శాంతి స్త్రీ జాతి కంతటికీ ప్రతినిధిలా విశ్వరూపం ధరించిన భద్ర కాళిలా ఉంది.

శాంతి....

మరి ఏం చేయాలనుకుంటుందో....

....o....

## నేనేం చేయాలి?

నన్ను విద్యార్థుల ఆన్సర్ పేపర్లు దిద్దమని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయి.

భావి భారత పౌరులు విజ్ఞానానికి విలువ కడుతున్నాను.

శ్రీరాముడు ఎలా వుంటాడు? వర్ణించండి.

అచ్చం ఎన్.టి.ఆర్. లా వుంటాడు.

ఇంకో ఆన్సర్ పేపర్లో :

సార్ నన్ను కరుణించండి. పరీక్షలు 103 డిగ్రీల జ్వరంతో రాస్తున్నాను. ప్లీజ్ నన్ను పాస్ చెయ్యండి.

మరో దాంట్లో :

తెలుగు పైపు చేసిన నాలుగు షీట్లు తగిలించి వున్నాయి. అవి ప్రశ్నల పేపర్లో 6వ ప్రశ్న నుండి 9వ ప్రశ్నవరకూ కాపీ చేసుకోమని

బయట నుండి వచ్చాయి. అవంతా తిరిగి వ్రాయడం కష్టం కదా. ఎలాగూ ఎగ్జామినర్ కూడా అదంతా చదవాలి. నీట్‌గా వుంటుంది చదవడానికి. అందుకని బయటనుండి వచ్చిన పేపర్ ఆన్సర్ పేపర్‌కి గుచ్చేశాడు. మిగతా కాగితాలన్నీ తెల్లకాగితాలే. ఇతను ఇంజనీరు కావచ్చు, డాక్టర్ కావచ్చు భవిష్యత్తులో.

ఈలోగా సూపర్‌వైజర్‌గారు ఒక చీటీ ఇచ్చి "ఈ కోడ్ నెంబర్ గల విద్యార్థిని పాస్ చెయ్యండి, అతను మనవాడే" అన్నాడు.

చూశాను.

ఆయన చెప్పిన విద్యార్థి 6వ ప్రశ్ననుండి 9వ ప్రశ్నవరకూ టైప్ చేసిన కాగితాలు గుచ్చిన ఘనుడు. అతను ఆన్సర్ పేపర్‌మీద తన రిజిష్టర్ నెంబర్ వెయ్యడానికి శ్రమించి వుండవచ్చును.

నేనేం చేయాలి?

....)o(....

# బ్రహ్మవాక్కు

"న్యాయా న్యాయాలు సక్రమంగా నిర్ణయింపబడుతున్నాయా లేదా" అనే ప్రశ్న అందరినీ వేధిస్తున్నా, కోర్టులూ, న్యాయవాదులూ, వాళ్ళ వృత్తులూ నిరాటంకంగా కొనసాగిపోతున్నాయి.

ఆరోజు కోర్టులో ఎన్నాళ్ళనుంచో కొనసాగుతున్న ఒక విడాకుల కేసులో సాక్ష్యాలు ముగిసిపోయేరోజు. ఆ తరువాత తీర్పు ఇస్తారు.

"ఈ కేసులో చివరి సాక్షి, విడాకులకు అర్థించిన దంపతుల ఏకైక కుమారుడు ఉదయ్ అన్నాడు జడ్జిగారు.

బోనులో ఎనిమిదేళ్ళ పిల్లాడిని తీసుకువచ్చి నిలబెట్టారు. అతని ప్రక్కనే అతని తండ్రి, పిల్లాడిని తీక్షణంగా చూస్తూ ఏదో సైగలు చేస్తున్నాడు. బోనుదగ్గర వున్న పోలీసులు అతన్ని దూరంగా పంపివేశారు.

భగవద్గీత మీద ప్రమాణంచేసి.... ఆ బాబు చేత ప్రమాణం చేయించారు. అతని దగ్గరకు లాయరుగారు వచ్చారు.